ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4
Total No. of Questions : 26 ] [ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 302-L (RS)**
**Code No. : 302-L (RS)**

# ಡಿ.ಎಲ್.ಎಡ್. ಪ್ರಥಮ ವರ್ಷ

# D.El.Ed. FIRST YEAR

ಶಿಕ್ಷಣ
**EDUCATION**

# ಮೂಲ ಪರಿಕಲ್ಪನೆಗಳ ಪರಿಚಯ

# INTRODUCTION TO BASIC CONCEPTS

(ತೆಲುಗು ಭಾಷಾಂತರ)
(Telugu Versions)

**(ಪರಿಷ್ಕೃತ ಪಠ್ಯವಸ್ತು)**
**(Revised Syllabus)**

ದಿನಾಂಕ : 06. 10. 2020 ]
Date : 06. 10. 2020 ]

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10.00 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1.00 ರವರೆಗೆ ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60
Time : 10.00 A.M. to 1.00 P.M. ] [ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*
*Register Number of the Candidate*

**భాగము - I**

కింది ప్రతి ప్రశ్నకు నాలుగు పర్యాయ జవాబులివ్వడమెనది. ఏదేని సరెన ఒక జవాబును మాత్రం ఎన్నుకుని రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి : 10 × 1 = 10

1. శిశుకేంద్రిత చర్యలు ఈ కింది విషయానికి ప్రాముఖ్యత నిచ్చెడి లక్ష్యంతో ఏర్పడింది
   (A) జ్ఞానం (B) సమాజం
   (C) పాఠ్యక్రమము (D) వ్యక్తి

2. కలుపుగోలు విధానం ప్రాముఖ్యత నిచ్చెడి అంశం
   (A) విషయాధారిత బోధన (B) అందరికి సమానమెన అవకాశాలు
   (C) సమూహ బోధన (D) ప్రత్యేక క్షేత్రాలలో అభ్యసన

3. 6 సంll రోహిత్ మానసిక ప్రాతినిధ్యం మరియు నటనా సామర్థ్యం కల్గివున్నాడు. ఈ అంశం ప్రస్తుతం రోహిత్ కింది ఏ బౌద్ధిక వికాస దశలో ఉన్నాడని సూచిస్తుంది ?
   (A) మూర్త కార్యాల దశ (B) మనోచలనాత్మక దశ
   (C) కార్యపూర్వ దశ (D) అధికారిక కార్యాల దశ

4. పిల్లలకు తమ వంతు ప్రకారంగా ఆడటం, ఇతరుల వస్తువులను దోచుకోకుండావుండుట నియమాలను నేర్పుటకు ఉపయోగించదగు ఆట ఇది

(A) సర్దుబాటు ఆట (B) స్పర్ధాత్మక ఆట

(C) సమాంతర ఆట (D) స్వతంత్ర ఆట

5. తరగతిలో ఉపాధ్యాయులొకరు ఎక్కువగా స్లైడ్ లు, చిత్రపటాలు నమూనాలు ఉపయోగిస్తారు. కింది ఏ విధమైన అభ్యసనార్థుల అవసరాలకు ఉపాధ్యాయుడు స్పందిస్తున్నాడు

(A) వీక్షణా అభ్యసనార్థులు (B) వినికిడి అభ్యసనార్థులు

(C) స్పర్శా అభ్యసనార్థులు (D) లిఖిత అభ్యసనార్థులు

6. కింది నమ్మకాలు కలుపుగోలు విద్యకు సహాయకారిగాలేవు :

I. పిల్లలందరూ ఒకేరకమైన అవసరాలు మరియు సామర్థ్యం కల్గివున్నారు.

II. పోషకుల మరియు సముదాయము పాల్గొనుట ప్రముఖంగావుంటుంది.

III. పిల్లలందరూ అభ్యసించలేరు

IV. విద్యాహక్కు పిల్లలందరికీ ప్రాథమిక హక్కు

*వీటిలో :*

(A) I మరియు II (B) I మరియు III

(C) II మరియు III (D) II మరియు IV

7. రాజ్యాంగపు ఏ ప్రకరణ విద్యను ఉమ్మడి జాబితాలో చేర్చింది ?

(A) ప్రకరణము 21(A) (B) ప్రకరణము 350(A)

(C) ప్రకరణము 256 (D) ప్రకరణము 28

8. అభ్యసనకు సంబంధించి కింది ఏ నిర్వచనాలు సరైనవి ?

I. అభ్యసనార్థులందరూ ఒకేరకమైన అభ్యసనా శైలిని కల్గివుంటారు.

II. ప్రతి విద్యార్థి అభ్యసనము అసాధారణమైనవి.

III. వివిధ అభ్యసనార్థులు ఒకే రకమైన అభ్యసనావేగం కల్గివుంటారు.

IV. అభ్యసనార్థులు బడి లోపల మరియు బయటి సందర్భాలలో నేర్చుకుంటారు.

*వీటిలో :*

(A) III మరియు IV (B) I మరియు III

(C) I మరియు II (D) II మరియు IV

9. కింది ఏ అంశం పిల్లలకు ప్రాథమిక హక్కును ప్రసాదించడంలో భారతదేశం తన నిబద్ధతను సూచిస్తున్నది
   (A) జనన ప్రమాణం పెరుగుదల
   (B) శిశుమరణాల రేటు తగ్గుదల
   (C) భారతదేశం అతిఎక్కువ సంఖ్య బాలకార్మికులను కల్గివుంది
   (D) భారతదేశంలో దాదాపు 65 శాతం 18 సం॥లకే పెళ్ళిచేసుకుంటారు

10. చలనావయాల సమస్యగల పిల్లవాడు పాఠశాలలో మరుగుదొడ్డి ఉపయోగించడానికి వీలుపడక బడిమానేస్తాడు. ఈ సన్నివేశంలో పిల్లవాడికి ఎదురెన అడ్డంకులేమిటంటె
   (A) భౌతిక నిర్మాణం (B) శారీరకం
   (C) బౌద్ధికం (D) మనోవైజ్ఞానికం

## భాగము - II

కింది ఏవేని ఐదు ప్రశ్నలకు జవాబును క్లుప్తంగా అరపేజీకి మించకుండ రాయండి : 5 × 2 = 10

11. మీరు వృత్తిపరమెన ఉపాధ్యాయులగుటకు చేకొను రెండు చర్యలను పట్టీ చేయండి.

12. పాఠ్యక్రమం ( Curriculum ) మరియుల పాఠ్యసంగ్రహం ( Syllabus ) ల మధ్య తేడాలేమిటి ?

13. శిశువుయొక్క జ్ఞానాత్మక అభివృద్ధిలో ఆటలయొక్క కార్యాలను వివరించండి.

14. "అధ్యాపకులకు విద్యా సమాజశాస్త్రం యొక్క అధ్యనపు అవసరం ఉంది." ఈ నిర్వచనానికి నాలుగు కారణాలను సమర్థించండి.

15. "యౌవనపుదశ తన అస్థిత్వాన్ని వెదుక్కునే కాలం" కారణాలను తెల్పండి.

16. దృష్టిదోషంగల శిశువుకు ఆహ్లాదకరమెన తరగతి వాతావరణాన్ని ఎలా సృష్టించగలరు ?

17. రిజర్వేషన్ విధానపు నాలుగు ప్రయోజనాలను తెల్పండి.

18. సమానత్వపు విలువల ఆచరణను తరగతిలో ఎలా ఏర్పరచగలవు ?

## భాగము - III

కింది వాటిలో ప్రతి ప్రశ్నకు మరొక పర్యాయ ప్రశ్న ఇవ్వబడింది. వాటిలో ఏదేని ఒకదానికి **(a)** లేదా **(b)** కి మాత్రం జవాబు రాయండి. జవాబు ఒక పేజీకి మించరాదు : 8 × 5 = 40

19. a) "పాఠశాల మార్గదర్శక అభ్యసనకె నిర్మించబడిన స్థలం." ఈ నిర్వచనాన్ని సమర్థించుకోండి.

*లేదా*

   b) "పాఠశాల విద్య సామాజిక అభివృద్ధికి సాధనం." ఈ నిర్వచనాన్ని రెండు వ్యాఖ్యానాలతో సమర్థించుకోండి.

20. a) "వ్యక్తిగత గుర్తింపుయొక్క అభివృద్ధి వికాసం ఒక గతిశీల ప్రక్రియ." ఈ నిర్వచనాన్ని విశ్లేషించండి.

*లేదా*

b) "సామాజికీకరణం మన విచారాలకు, అనుభూతులకు మరియు క్రియలకు రూపాన్నిచ్చింది." ఈ నిర్వచనాన్ని విశ్లేషించండి.

21. a) శిశువుయొక్క సామాజికీకరణలలో సమవయస్కుల పాత్రను వివరించండి.

*లేదా*

b) శిశువుయొక్క సామాజికీకరణలలో సముదాయం మరియు సమూహ మాధ్యమాల పాత్రను వివరించండి.

22. a) వివిధ రకాల అభ్యసనా వేగంగల విద్యార్థులకు బోధించడానికి గల సవాళ్ళను ఉపాధ్యాయుడిగా మీరెలా ఎదుర్కొనగలరు.

*లేదా*

b) మూర్తకార్యాల దశలోగల పిల్లలకు ఎటువంటి కృత్యాలను ఏర్పరచగలరు ?

23. a) "అభ్యసనం ఒక ఉద్దేశంగల్గిన కృత్యం." విశ్లేషించండి.

*లేదా*

b) "అభ్యసనం ప్రక్రియ మరియు ఉత్పత్తి కూడా" విశ్లేషించండి.

24. a) పూర్వ బాల్యావస్థ భావనాత్మక వికాసపు లక్షణాలను వివరించండి.

*లేదా*

b) కౌమారదశయొక్క భావనాత్మక వికాసపు లక్షణాలను వివరించండి.

25. a) "ఋణాత్మక మనోభావము కలుపుగోలు విద్యకుగల అతి పెద్ద అడ్డంకి." విశ్లేషించండి.

*లేదా*

b) "విద్యాశాస్త్రం మరియు మూల్యాంకనం ప్రక్రియ అనుకూలకరంకాని పిల్లలు బడినుండి దూరంకావడానికి కారణంకావచ్చును" ఈ నిర్వచనాన్ని విశ్లేషించండి.

26. a) వివిధ స్థితిగతుల నుండి వచ్చిన పిల్లలకు అవకాశాలను కల్పించుటకు మీరు చేకొనదగు ఐదు చర్యలను తెల్పండి.

*లేదా*

b) ప్రతిభావంతులైన పిల్లలకు అభ్యసనం మరింత ఆసక్తికరం మరియు మరింత సమంజసం చేయుటకు మీరు చేపట్టదగు ఐదు చర్యలను తెల్పండి.